నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
23 ఏప్రిల్ 2025
పేజీలు 8



నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 (ఐఐటీల్లో ప్రవేశాలు)



**దేశవ్యాప్తంగా 23 ఐఐటీల్లో సీట్ల సంఖ్య 17,695**

**ఈ విద్యా సంవత్సరంలో మరికొన్ని సీట్లు పెరిగే అవకాశం ఉంది**

**ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత సీఈవోలు, ఎంట్రప్రెన్యూర్స్, శాస్త్రవేత్తలను ఇలా అనేక రంగాల్లో నిపుణులను అందిస్తున్న విద్యాసంస్థలు ఐఐటీలు. దేశంలో ఇంజినీరింగ్ విద్యకు అత్యంత పేరుగాంచిన విద్యాసంస్థలు ఐఐటీ. ఈ సంస్థల్లో సీటు సంపాదించడానికి ఏటా లక్షలాది మంది విద్యార్థులు అహర్నిశలు శ్రమిస్తుంటారు. మిగిలిన అన్ని ప్రవేశ పరీక్షల కంటే భిన్నమైనది జేఈఈ అడ్వాన్స్‌డ్. ప్రపంచంలో కఠినమైన పరీక్షల్లో జేఈఈ అడ్వాన్స్‌డ్ ఒకటిగా పేరుగాంచింది. జేఈఈ మెయిన్ పరీక్షలో టాప్‌లో నిలిచిన సుమారు రెండున్నర లక్షల మంది రాసే పరీక్ష ఇది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో వచ్చిన మార్కులు, ర్యాంక్ ఆధారంగా దేశంలోని 23 ఐఐటీల్లో యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. అడ్వాన్స్‌డ్ పరీక్ష వివరాలు సంక్షిప్తంగా ...**

### ఐఐటీలు

- ప్రపంచ వ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యకు పేరుగాంచిన సంస్థలు. అంతే కాదు దేశంలో జాతీయ ప్రాముఖ్యం కలిగిన ప్రఖ్యాత సంస్థలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ).
- స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రామాణికమైన ఇంజినీరింగ్ విద్య కోసం ఐఐటీ ప్రతిపాదన వచ్చింది. దీంతో 1954లో మొట్టమొదట ఐఐటీ ఖరగ్‌పూర్‌ను ప్రారంభించారు. తర్వాత ఒక్కొక్కటిగా పెంచుకుంటూ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 23 ఐఐటీలను కేంద్రం నెలకొల్పింది.

### ఐఐటీల లక్ష్యం

- ఆలోచనా స్వేచ్ఛను ప్రోత్సహించే వాతావరణం సృష్టించడం, దాన్ని కొనసాగించడం, ఆయా రంగాల్లో శ్రేష్ఠతను సాధించడానికి అవసరమైన స్వీయ క్రమశిక్షణను పెంపొందించుకునే సమర్థత, శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం కోసం బలమైన పునాదిని నిర్మించడానికి, సమర్థులైన, మోటివేటెడ్ ఇంజినీర్లను, శాస్త్రవేత్తలను సిద్ధం చేయడానికి, విద్యార్థులను ఎంట్రప్రెన్యూరియల్ స్ఫూర్తిని నింపడం కోసం, దేశ నిర్మాణంలో సహకారం అందించేందుకు విద్యార్థులను అత్యుత్తమ నిపుణులుగా తీర్చిదిద్దడం ఐఐటీల ప్రాథమిక లక్షణం.

### జేఈఈ అడ్వాన్స్‌డ్

- ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్ష ఇది. మొదట అభ్యర్థులు జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించాలి. మెయిన్ పరీక్షలో వచ్చిన ర్యాంక్ ఆధారంగా టాప్-20 అంటే సుమారు 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేస్తారు. ఈసారి జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆర్గనైజేషన్ ఇన్‌స్టిట్యూట్ ఐఐటీ కాన్పూర్.

### ముఖ్యతేదీలు

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
ఫీజు చెల్లించడానికి చివరితేదీ: మే 5
చివరితేదీ: మే 2
జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల వెల్లడి: జూన్ 2
పరీక్షతేదీ: మే 18
వెబ్‌సైట్: https://jeeadv.ac.in




### అందించే కోర్సులు

- నాలుగేండ్ల బీటెక్, బీఎస్
- ఐదేండ్ల బీఆర్క్
- ఐదేండ్ల డ్యూయల్ డిగ్రీ (బీటెక్-ఎంటెక్), బీఎస్-ఎంఎస్, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, డ్యూయల్ డిగ్రీ బీటెక్-ఎంబీఏ, డ్యూయల్ డిగ్రీ బీఎస్-ఎంబీఏ. పై కోర్సుల్లో సుమారు 130 రకాల బ్రాంచీలు (సబ్జెక్టు) ఉన్నాయి.

### జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంక్ ద్వారా ప్రవేశాలు కల్పించే సంస్థలు

- 23 ఐఐటీలు, బెంగళూరులోని ఐఐఎస్సీ, తిరువనంతపురంలోని ఐఐఎస్టీ, రాయబరేలీలోని ఆర్‌జీఐపీటీ, విశాఖపట్నంలోని ఐఐపీఈ.

**అర్హతలు:** 2024, 2025లో ఇంటర్ ఉత్తీర్ణులు. ఇంటర్‌లో ఎంపీసీ చదివి ఉండాలి. జేఈఈ మెయిన్-2025లో టాప్ 2,50,000లో ఉండాలి (రిజర్వేషన్లు వర్తిస్తాయి).

**వయస్సు:** 2000, అక్టోబర్ 1న లేదా తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు అయితే 1995, అక్టోబర్ 1న లేదా తర్వాత జన్మించి ఉండాలి.

**నోట్:** గరిష్ఠంగా రెండుసార్లు మాత్రమే రాయడానికి అర్హులు.

### పరీక్ష విధానం

- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు.
- రెండు పేపర్లు ఉంటాయి. పేపర్-1 ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, పేపర్-2 మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు నిర్వహిస్తారు. అభ్యర్థులు రెండు పేపర్లను తప్పనిసరిగా రాయాలి. పీహెచ్‌సీ అభ్యర్థులకు గంట అదనపు సమయాన్ని ఇస్తారు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంటుంది. వివరాలు ప్రశ్నపత్రంలో ఇస్తారు.
- రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు హైదరాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్‌లో ఉన్నాయి.

### ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఏఏటీ)

- బీఆర్క్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం దీన్ని నిర్వహిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన వారు మాత్రమే ఏఏటీ రాయడానికి అర్హులు.
- బీఆర్క్ ప్రోగ్రామ్‌ను ఐఐటీ వారణాసి, ఖరగ్‌పూర్, రూర్కీ మాత్రమే అందిస్తున్నాయి.

**ఏఏటీ దరఖాస్తు:** జూన్ 2 (ఉదయం 10 నుంచి 3 (సాయంత్రం 5) వరకు
**ఏఏటీ పరీక్ష తేదీ:** జూన్ 5
**ఫలితాలు వెల్లడి:** జూన్ 8

- ఏఏటీ పరీక్షకు సంబంధించిన ఇతర వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ